# జంతు సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



జంతు సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన "జంతువుల పై క్రూరత్వ నివారణ" జిల్లా స్థాయి జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ జంతు సంరక్షణకు జంతు హింస నివారణ కమిటీ ద్వారా సొసైటీలను ఏర్పాటు చేయాలని, మున్సిపాలిటీలలోని స్లాటర్ హౌస్ లను నిరంతరం తనిఖీ చేయాలని, ముఖ్యంగా జంతువుల రవాణా సమయంలో అనుమతి ఉందో లేదో తనిఖీచేయాలి

7




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

గురువారం 19 జూన్ 2025 పేజీలు : 10


# గ్రామీణ ప్రాంతాల రోడ్లు పటిష్టం



రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల రోడ్లను ఎక్కువకాలం మన్నికతో ఉండేలా హ్యామ్(హైబ్రిడ్ యాన్యిటీ మోడల్) విధానంలో నిర్మించనున్నారు. జాతీయ రహదారులను హ్యామ్ విధానాన్ని ఉపయోగించి డీబీఎం(డెన్స్ బిట్‌మినస్ మకాడమ్), బీఎం(బిట్‌మినస్ మకాడమ్) ప్రమాణాలతో నిర్మిస్తున్నారు. ఈ విధానం ద్వారా జాతీయ రహదారుల్లో బిట్‌మినస్ కాంక్రీట్(బీసీ) పొరకు, కిందనున్న వాటర్ బౌండ్ మకాడమ్(డబ్ల్యూఎంఎం) పొరకి మధ్యలో డీబీఎం లేదా బీఎం పొర ఖచ్చితంగా ఉండాలి. ఈ పద్ధతిలో నిర్మించడం వల్ల జాతీయ రహదారులు గట్టిగా, ఎక్కువకాలం మన్నికతో ఉంటాయి. సరిగ్గా ఇదే విధానాన్ని గ్రామీణ రోడ్ల నిర్మాణంలోనూ ఉపయోగించాలని ఇటీవల మంత్రిమండలి నిర్ణయించింది.

8

# అయ్యా ఉత్తమ్ సారూ... ఓ లుక్కేయండి మీరు...!

- ప్రమాదకరంగా సాగర్ ఎడమ కాల్వ...
- వెంటనే మరమ్మత్తులు చేపట్టాలి...!!
- మాజీ ఎమ్మెల్యే జూలకంటి డిమాండ్
- కాల్వ కట్టలను పరిశీలించిన సిపిఎం బృందం

2



# నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ వైఖరి మార్చుకోవాలి

## ప్రతిరోజు ఏదో ఒక సమస్య




- పేరుకు పెద్ద ఆసుపత్రి అక్కడున్న అధికారుల నిర్లక్ష్యం మాత్రం చాలా ఎక్కువే
- చిన్న పిల్లల బరువు చూసే మిషన్ పని చేయదు
- నిర్లక్ష్యపు సమాధానంతో ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ అరుణ కుమారి

6

# చిరు వ్యాపారులకు అండగా ఉంటాం





బడ్డీ కోట్లు తొలగించాలంటూ ఇబ్బందులకు గురి చేయడం సరికాదు
పేద చిరు వ్యాపారాలను ఇబ్బందులు పెట్టవద్దు
బడ్డీ కోట్ల దుకాణదారుల సంఘం అధ్యక్షులు షేక్ నయీమ్
గౌరవ అధ్యక్షులు బొలిశెట్టి కృష్ణయ్య

**కోదాడ టౌన్, జూన్ 18 ( ప్రజా జ్యోతి):** కోదాడ పట్టణంలోని మున్సిపాలిటీ పక్కన గల మండపం ఏరియా బడ్డీ కోట్లను తొలగించాలంటూ పేద చిరు వ్యాపారులను మున్సిపాలిటీ అధికారులు ఇబ్బందులకు గురి చేయడం సరికాదని బడ్డీ కొట్ల దుకాణదారుల సంఘం అధ్యక్షులు షేక్ నయీమ్, గౌరవ అధ్యక్షులు బొలిశెట్టి కృష్ణయ్యలు అన్నారు. బుధవారం మండపం ఏరియాలోని చిరు వ్యాపారులతో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. గత 40 సంవత్సరాలుగా చిరు వ్యాపారులు బడ్డీ కోట్ల ను వేసుకొని మున్సిపాలిటీకి పన్నులు కడుతూ ఉపాధి పొందుతున్నారని గతంలో అనేకమంది స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించిన దురాక్రమణ కాకుండా కాపాడుకుంటూ వస్తున్నారని అన్నారు. డబ్బా కొట్లను తొలగించి పేదల జీవనం మీద పొట్ట కొట్ట వద్దన్నారు. మున్సిపాలిటీ అధికారులు పేద చిరు వ్యాపారులను వేధించడం మానుకోవాలన్నారు. ఈ సమావేశంలో కర్ల సుందర్ బాబు, షేక్ దస్తగిరి, రాజు, సైదులు, సింహాచలం, రావుఫ్, సైదులు, మౌలానా, మహమ్మద్, అబ్దుల్ రహీం, కృష్ణకుమారి, రాంబాబు, హుస్సేన్ బి, దస్తగిరి, గోపాలకృష్ణ, రాజు, నరహరి, ముస్తఫా, ఆరిఫ్, లక్ష్మీ, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అయ్యా ఉత్తమ్ సారూ... ఓ లుక్కేయండి మీరు...!





ప్రమాదకరంగా సాగర్ ఎడమ కాల్వ...
వెంటనే మరమ్మత్తులు చేపట్టాలి...!!
మాజీ ఎమ్మెల్యే జూలకంటి డిమాండ్
కాల్వ కట్టలను పరిశీలించిన సిపిఎం బృందం

**మిర్యాలగూడ,జూన్ 18,(ప్రజాజ్యోతి):** నాగార్జునసాగర్ ఎడమ కాలువ కట్టలకు లైనింగ్ లేక కోతలకు గురవుతున్నాయి... అనేక చోట్ల బుంగలు పడి గండి పడే ప్రమాదంగా ఉన్నాయి...ఈ వానాకాలం సీజన్ లో నీటిని విడుదల చేస్తే కాల్వ కట్టలు తెగి పంట పొలాలతో పాటు, అనేక గ్రామాలు మునిగి పోయే ప్రమాదం ఉంది. ఆయకట్టు ప్రాంతానికి చెందిన వారిగా భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తక్షణమే స్పందించి మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి . బుధవారం సిపిఎం బృందం ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలం లోని దొండ వారి గూడెం బ్రిడ్జి మైల్ 41 వద్ద కోతలకు గురవుతున్న కాల్వ కట్టలను పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమ కాల్వ సాగర్ నుండి ఖమ్మం జిల్లా పాలేరు వరకు 179 కిలోమీటర్ల విస్తరించి ఉందని తెలిపారు. గతంలో ఎడమ కాలువ కట్టలకు లైనింగ్ ఏర్పాటు చేశారని అక్కడక్కడ సీసీ లైనింగ్ ఏర్పాటు చేయకుండా వదిలేశారని ఆరోపించారు. ప్రతి 10 నుంచి 15 కిలోమీటర్ల లోపు అనేక చోట్ల కాల్వ కట్టలు బలహీనంగా ఉండి కోతకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాల్వ కట్టలు పూర్తిగా తెగిపోయే పరిస్థితి నెలకొందన్నారు. ప్రస్తుత వానకాలం సీజన్ రాబోతుందని ఆగస్టులో సాగునీరు విడుదల చేస్తే ఆ వరదలకు కాలువ కట్టలు పూర్తిగా తెగే అవకాశం ఉందని, దీనివలన పంటపొలాలతో పాటు అనేక గ్రామాలు నీటిలో మునిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. నాగార్జునసాగర్ ఎడమ కాలవ కింద కిష్టాపురం, వజీరాబాద్, ముది మాణిక్యం, ములకల కాలువ, జాన్ పాడ్, మేజర్లు ఉన్నాయని అవికూడా ఎన్నో ఏళ్లుగా మరుమత్తులకు నోచుకోవడం లేదన్నారు. ఇటీవల కాలంలో సాగునీటి ప్రాజెక్టులపై ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంబంధిత అధికారులతో మిర్యాలగూడలో సమావేశం జరిపిన ఉత్తమ్ కుమార్ రెడ్డి కాల్వకట్టల మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారని గుర్తుచేశారు. కొద్దిరోజులక్రితం మిర్యాలగూడలో జరిగిన ఇందిరమ్మ ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమంలో కాలువలో మరమత్తులకు త్వరలో నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారని, కానీ ఇప్పటివరకు నిధులు మంజూరుచే యకపోవడంతో కాలువ కట్టలు దుర్భరంగా ఉన్నాయన్నారు. సాగునీరు విడుదల చేసేందుకు మరో నెల 15 రోజులు గడువు ఉందని ఆలోపు కాలువ కట్టలకు పూర్తిస్థాయిలోమరమ్మతులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్, రైతు సంఘం జిల్లా నాయకులు పాదూరి శశిధర్ రెడ్డి, జిల్లా నాయకులు డా మల్లు గౌతమ్ రెడ్డి, నాయకులు బొగ్గరపు కృష్ణయ్య, రేమిడాల బిక్షం, వలమల్ల ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

## పెన్షనర్ల సవరణ చట్టాన్ని రద్దు చేయాలి

23న కలెక్టరేట్ కు పెన్షనర్లు అధిక సంఖ్యలో తరలిరావాలి
విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య



**కోదాడ టౌన్, జూన్ 18 (ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వం మార్చిలో జరిగిన పార్లమెంటు సమావేశాల్లో గుట్టు చప్పుడు కాకుండా పెన్షనర్ల చట్ట సవరణ బిల్లును ఆమోదించడం బాధాకరమని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని పెన్షనర్ల సంఘ కార్యాలయంలో చట్ట సవరణకు వ్యతిరేకంగా నిరసన తెలిపి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పెన్షనర్ల హక్కులను, ప్రయోజనాలను కాలరాసేలా చట్టాన్ని రూపొందించడం దుర్మార్గమన్నారు. వెంటనే పెన్షనర్లకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షనర్ల ఆందోళనలు కేంద్ర ప్రభుత్వానికి తెలిసేలా ఈనెల 23న సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందించేందుకు పెన్షనర్లు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, కోదాడ కార్యదర్శి రఘువర ప్రసాద్, హనుమారెడ్డి, గడ్డ నరసయ్య, సత్తయ్య, రుక్ముద్దీన్, సాంబులు జాన్ షరీఫ్, చిగురుపాటి వరప్రసాద్, చంద్రశేఖర్ రెడ్డి, భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండల పార్టీ అధ్యక్ష పదవిని దళితులకు ఇవ్వాలి



**తుంగతుర్తి, జూన్ 18,(ప్రజా జ్యోతి):** తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని దళితులకు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మండల దళిత నాయకులు ఎమ్మెల్యే మందుల సామెల్ కు విజ్ఞప్తి చేశారు. బుధవారం తుంగతుర్తిలో వారు మాట్లాడుతూ... తుంగతుర్తి నియోజకవర్గం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవి ఎస్సీలకు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే సామెల్ చొరవ తీసుకొని మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న మాదిగ సామాజిక వర్గానికి చెందిన తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న కు కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాచర్ల అనిల్, పెద్దబోయిన అజయ్, అక్కినపల్లి నరేష్, అబ్బుల్, మల్లెపాక సుమన్, తడకమళ్ళ పరుశురాములు, బొంకూరి జలంధర్, చింతకుంట్ల రాజు, చింతకుంట్ల మైసయ్య, చింతకుంట్ల నగేష్,కొండగడుపుల నవీన్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీ అరికట్టాలంటూ పలు సంఘాల ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు

**మిర్యాలగూడ,జూన్ 18,(ప్రజాజ్యోతి):** పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల అధిక ఫీజుల దోపిడీని అరికట్టాల ని బుధవారం బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల ఆధ్వర్యం లో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగాబీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్,బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ లు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలోని ప్రతి ప్రైవేటు పాఠశాల యాజ మాన్యం విద్య హక్కు చట్టం నిబంధనల ఉల్లంఘన పాల్పడుతూ 25 శాతం సీట్లు ఉచితంగా పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఇవ్వాల్సి ఉన్నప్పటికిని ఇవ్వకుండా, స్కూలు లోనే పుస్తకాలు, నోట్ బుక్స్ యూనిఫామ్, షూస్, బెల్టు, టైలు అధిక ధరలకు విక్రయిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అంతేకాకుండా అడ్మిషన్ ఫీజు ఒక్కొక్క విద్యార్థికి సుమారు 5,000 రూపాయలు నుండి పదివేల రూపాయల వరకు వసూలు చేస్తూ పేద విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.నర్సరీ పిల్లవానికి సంవత్సరానికి 50 వేలు, ఒకటవ తరగతి విద్యార్థికి సుమారు లక్ష రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ పేద విద్యార్థుల తల్లిదండ్రులను జలగలా పట్టి పీడిస్తున్నా రని ఆరోపించారు. ఇంత జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు పట్టించు కోకుండా నిద్ర అవస్థలో ఉండడం సిగ్గుచేటని అన్నారు. తక్షణమే సబ్ కలెక్టర్ స్పందించి తరగతు ల వారీగా విద్యార్థులకు తీసుకోవాల్సిన ఫీజుల వివరాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నోటీస్ బోర్డులో పెట్టించి, ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్,



ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పరంగి సురేష్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లావురి రవీందర్ నాయక్, బీసీ విద్యార్థి సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు గాదగోని మహేష్ గౌడ్, రాజు, నరేష్, సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.ల

# ఏఢీ.. రాజీవ్ యువ వికాసం

**యువతకు కాంగ్రెస్ మొండి చెయ్యి**

**రాజీవ్ యువ వికాసం పేరిట మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ**

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా**

**తుంగతుర్తి, జూన్ 18,(ప్రజా జ్యోతి):** 'మంచి తరుణం మించిన దొరకదు. ఇదే మహదవకాశం. దరఖాస్తు చేసుకోండి..డబ్బులు తీసుకోండి' అన్నట్టుగా బాకాలూది మరీ ప్రచారంచేసిన 'రాజీవ్ యువ వికాసం' పథకం కాంగ్రెస్ ఇచ్చిన అన్ని హామీల వలె విజయవంతంగా చెత్త బుట్టలోకి చేరిపోయిందనీ బిజెపి పార్టీ సూర్యపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా ఎద్దేవ చేశారు. బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ...రాజీవ్ యువ వికాసాన్ని నిలిపివేయడం కాంగ్రెస్ పార్టీ చేతకానితనానికి నిదర్శనం అని మండిపడ్డారు.గతంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా యువకులకు అందిస్తున్నటువంటి సబ్సిడీ రుణాలను పేరు మార్చి రాజీవ్ యువ వికాసంగా ఎంతో గొప్పగా ప్రారంభించి యువకులని ఆఫీసుల చుట్టూ మీ సేవకు చుట్టు తిప్పించి ఊరించి ఊరించి ఉసురుమనిపించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత



వాగ్దానాలకు ప్రజలు మోసపోయామని తెలుసుకున్నారని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా సరిగా అమలు చేయలేకపోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో యువత,రైతులు విద్యార్థులు అందరూ కలిసి కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్ బొంకూరు నవీన్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కుంభం సహకారంతో వాటర్ ఫిల్టర్

**భూదాన్ పోచంపల్లి, జూన్ 18 (ప్రజాజ్యోతి)** మండలంలోని గౌస్కొండ గ్రామంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో కాంగ్రెస్ నాయకులు వాటర్ ఫిల్టర్ ప్రారంబించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ



అధ్యక్షుడు మర్రి పాండు రెడ్డి, గొంగడి వెంకట్ రెడ్డి, నోముల శ్రీనివాస్ రెడ్డి, మద్ది తస్వాంత్ రెడ్డి, దోసపాటి రవి, కొయ్యడ బాలరాజు, వరుకుప్పల బాలకృష్ణ, రామ్ రెడ్డి, రెహనా రెడ్డి, రాజు, కాసుల శ్రీధర్ గౌడ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం



**నిడమనూరు, జూన్ 18(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో ని అంగన్వాడి కేంద్రం-5లో బుధవారం 3ఏళ్లు దాటిన విద్యార్థులకు నూతన అంగన్వాడి పాఠశాల చేరిన వారికి సామూహిక అక్షరాభ్యాసం జరిపారు. కార్యక్రమంలో తల్లులు , పిల్లలు,ఏఎన్ఎం సుమలత ,ఆశాజ్యోతి ,అంగన్వాడి టీచర్ రాజేశ్వరి, అమ్మ గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## నడిగూడెంలో ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీఓ.

హరి సింగ్.



**నడిగూడెం, జూన్ 18, ప్రజా జ్యోతి:** ఉపాధి కూలీలు వంద రోజుల పని దినాలను సద్వినియోగం చేసుకోవాలనిఎంపీడీవో హరిసింగ్ అన్నారు. మండల కేంద్రంలో ఉపాధి కూలీలు చేస్తున్న పనులను బుధవారం పరిశీలించారు. ఉపాధి హామీ పని ప్రదేశంలో పనులు చేసేటప్పుడు కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిర్దేశించిన కొలతల ప్రకారం, నాణ్యత ప్రమాణాలతో ఉపాధి హామీ పనులు చేస్తే పనికి తగ్గ వేతనం వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమారాణి, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, టెక్నికల్ అసిస్టెంట్ సురేష్, ఉపాధి కూలీలు ఉన్నాను

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలి

- అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి



**భూదాన్ పోచంపల్లి, జూన్ 18 (ప్రజాజ్యోతి)** పట్టణంలో అలాగే మండలంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. బుధవారం రోజున పురపాలక కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లతో పాటు మండలంలోని జిబ్లాక్ పల్లి గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శేఖర్ రెడ్డి తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఎంపీడీవో భాస్కర్ రావు మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి ఆర్ఐ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేను సైతం...చె(చి)త్త శుద్ధి కి పాటుపడతాను

కాలనీ సుందరీకరణలో.. అందరూ భాధ్యత గా భాగస్వాములు కావాలి

తాజా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి



**మిర్యాలగూడ, జూన్ 18,( ప్రజాజ్యోతి ):** గత పదేళ్ల పాలకుల నిర్లక్ష్యం... సకాలంలో చెత్త సేకరణ వాహనాలు రాక... దుకాణదారులు, పండ్ల వ్యాపారులు చెత్తను విచ్చలవిడిగా పడేయడంతో... రెడ్డి కాలనీ చెత్త డంపింగ్ యార్డులా మారింది... కౌన్సిలర్ గా ఉండి కాలనీని పరిశుభ్రం చేయాలని విన్నవించినప్పటికీ... గత పాలకుల ధోరణితో తమ మాటను పట్టించుకునే నాధుడు కరువయ్యారు. కానీ కాలం, ప్రభుత్వం మారింది... వచ్చే వానాకాలంని దృష్టిలో ఉంచుకొని కాలనీ సుందరీకరణలో భాగంగా చెత్తను శుభ్రం చేసేందుకు నడుం బిగించారు తాజా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి. బుధవారం దగ్గరుండి మున్సిపల్ వాహనాలతో చెత్తను తొలగించే పనులను మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు రెడ్డి కాలనీ అంటే సిసి రోడ్లు, శుభ్రమైన డ్రైనేజీలతో ఆహ్లాదకరంగా ఉండేది. కానీ గత 10 ఏళ్లుగా పాలకుల నిర్లక్ష్యం సిబ్బంది వైఖరితో పారిశుద్ధ్యంలోపించి మురికి కూపంగా తయారయిందన్నారు. ముఖ్యంగా ప్రత్యర్థి పార్టీ నుండి గెలుపొందిన కౌన్సిలర్ ఉన్నాడన్న నెపంతో కాలనీని మురికి కూపంగా తయారు చేశారని శేఖర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మారి స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ మిర్యాలగూడను రాష్ట్రస్థాయిలో పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగుతూ ఉండటంతో ఎమ్మెల్యే సహకారంతో ఇప్పటికే నిరుపయోగంగా మారిన కాలనీలోని అండర్ డ్రైనేజీలు శుభ్రం చేయించడం జరిగిందన్నారు. అదేవిధంగా చిరు వ్యాపారులు, షాపుల వారు, కొందరు కాలనీవాసులు నిర్లక్ష్యంగా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయడంతో పెద్ద ఎత్తున పేరుకుపోయిన చెత్త దుర్గంధం వెదజల్లుతుండటంతో, ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా, స్పందించిన ఆయన వెంటనే మున్సిపల్ అధికారులతో మాట్లాడి యంత్రాలను పంపించారని తెలిపారు. రెడ్డి కాలనీ వరకు నిత్యం చెత్త సేకరించేందుకు కొత్త ఆటోను కేటాయించడం జరిగిందన్నారు. కాలనీ వాసులు కూడా కాస్త బాధ్యతతో తడి,పొడి చెత్తను వేరువేరుగా చేసి మున్సిపల్ చెత్త సేకరణ వాహనానికిఅందజేయాలని కోరారు. రానున్న వాన కాలంలో దోమలు అభివృద్ధి చెందకుండా ప్రజలు కూడా తగు జాగ్రత్త వహించాలని కోరారు. కాలనీ లోని వృధాగా పేరుకుపోయిన చెత్తంతా పరిశుభ్రం చేసి కాలనీ సుందరీకరణలో భాగంగా తన వంతు సహాయం చేస్తున్నట్లు తెలిపాడు.

# హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ను ఏర్పాటు చేయాలి

-జులై 29న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయడి.



**మునగాల జూన్ 18 (ప్రజా జ్యోతి):-** హమాలీ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డులు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని వివిధ రైస్ మిల్లుల్లో పనిచేస్తున్న హమాలి కార్మికుల సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు పాల్గొన్న మాట్లాడుతూ సంఘటిత అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారానికి జూలై 29న దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో 10 కేంద్ర కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు, అసోసియేషన్లు పాల్గొంటున్నాయని. ఈ సమ్మెలో హమాలీ కార్మికులు కూడా పాల్గొనాలని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్ లను తేవడం వలన కార్మిక హక్కులను హరించి వేస్తుందని అన్నారు ఈ విధానాలకు వ్యతిరేకంగా జులై 29న జరుగు దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, హమాలి యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అనంత మైసయ్య గౌడ్, వేట అంజయ్య, జానయ్య, సాలయ్య, రాంబాబు,నాగయ్య, రవి, శ్రీను, సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రాంత పద్మశాలి మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలుగా “భోగ భానుమతి విష్ణు”ఎన్నిక



**భూదాన్ పోచంపల్లి, జూన్ 18 (ప్రజాజ్యోతి)** పట్టణ కేంద్రంలోని పద్మశాలి మహాజన సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు గుంటుక రూప ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన పట్టణ కమిటీ అధ్యక్షురాలుగా భోగ భానుమతి విష్ణు మహిళా విభాగం రాష్ట్ర కమిటీ సభ్యులుగా మెరుగు శశికళ, కర్నాటి ఆంజమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నియామక పత్రాన్ని అందించారు. అలాగే పట్టణ ఉపాధ్యక్షురాలుగా గుర్రం హేమలత ప్రధాన కార్యదర్శి భారత కల్పన కార్యవర్గ సభ్యులు గుండు రాజేశ్వరి, నీలమ్మ,వేముల భ్రమరాంబ, గోలి యాదమ్మ నియమాకం అయ్యారు. ఈ కార్యక్రమంలో మహాజన సంఘ అధ్యక్షుడు సీత శ్రీరాములు పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ , మహాజన సంఘం ఉపాధ్యక్షులు భోగ నరసింహ అంకం మురళి సంఘ సభ్యులు కడివేరు చంద్రమౌళి, గంజి అంజయ్య, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి మద్దూరి శశికళ, ఉపాధ్యక్షులు ఆడెపు శాంతి, కొండ స్వరూప, చినకోట్ల స్వప్నరాజ్, కోశాధికారి నోముల రేఖ తదితరులు పాల్గొన్నారు.

# జన్మదినం పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం



**కోదాడ టౌన్ ,జూన్ 18 (ప్రజా జ్యోతి):** హంగు ఆర్భాటాలు లేకుండా జన్మదిన వేడుకలను పురస్కరించుకొని దివ్యాంగుల, అనాథ పిల్లల నడుమ గరిడేపల్లి మండల కేంద్రంలోనీ పరెడ్డిగూడెం కు చెందిన లక్కమల్ల జానయ్య నాగమణి దంపతుల కుమార్తె తన్మయి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు . కోదాడ పట్టణంలోని శనగల రాధాకృష్ణ ఆశ్రమంలో బుధవారం దివ్యాంగులకు,అనాథలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి తన దాతృత్వం చాటుకున్నారు. అన్ని దానాల్లో కన్న అన్నదానం చాలా గొప్పదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు కూడా పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని వేల రూపాయలు ఖర్చుపెట్టి వృధా చేసే కన్నా అనాథ ఆశ్రమంలో ఉన్నటువంటి అనాథలకు ఒక పూట భోజనం ఏర్పాటు చేస్తే అది మహా పుణ్యం అని తన్మయి తల్లిదండ్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు రాములు, సైదమ్మ, నాగయ్య, ఉమా ,రాజు, ఉష, వర్షిత్, లిషిత తదితరులు అనాథాశ్రమం ఇంచార్జ్ నర్మద, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ జలాల నిల్వల పెంపు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

-కేంద్ర జలసంఘం నోడల్ అధికారి సంతోష్ కుమార్



**నిడమానూరు, జూన్ 18(ప్రజాజ్యోతి):**భూగర్భ జలాల నిల్వల పెరుగుదలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు అధికారులు బాధ్యతాయుతంగా కృషి చేయాలని కేంద్ర జలసంఘం నోడల్ అధికారి సంతోష్ కుమార్ అన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణాలను సమర్థవంతంగా చేపట్టాలని కేంద్ర జలసంఘం నోడల్ అధికారి సంతోష్ కుమార్ అన్నారు. నిడమనూరు మండలంలోని ముకుందాపురం, నారమ్మగూడెం, రేగులగడ్డ, తుమ్మడం, వల్లభాపురం, నిడమనూరు, వేంపాడు, వెనిగండ్ల, మారుపాక, ఊట్కూరు, ముప్పారం, గుంటిపల్లి, బంకాపురం గ్రామాల్లో బుధవారం ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన భూగర్భ జలాల నిల్వల పెరుగుదల పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూగర్భ జలాల నిల్వల పెంపు పనులను ప్రతిష్టాత్మకంగా చేపట్టి మెరుగైన ఫలితాలను సాధించాలన్నారు .ఆయన వెంట మిర్యాలగూడ క్లస్టర్ ఏపీడీ బాలకృష్ణ, ఏపీఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు గంగుల లింగయ్య, నర్సింహాచారి, సత్యనారాయణ, టెక్నికల్ అసిస్టెంట్లు సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మెలు నిర్మాణం చెయ్యాలి

-వచ్చేనెల జులై 7 న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుందాం

-ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి,రాష్ట్ర నాయకులు మునగాల మండల ఇన్చార్జి వడ్డేపల్లి కోటేష్ మాదిగ



**మునగాల జూన్ 18 (ప్రజా జ్యోతి):-**మునగాల మండలపరిధిలోని తాడ్వాయి, విజయరాఘవపురం, కలకోవ, గ్రామాలలో మంగళవారం ఎమ్మార్పీఎస్ ఎం.ఎస్.పి.మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథిలుగాఎమ్మార్పీఎస్, ఎంఎస్పి రాష్ట్రనాయకులు మునగాల మండలఇంచార్జ్ వడ్డేపల్లి కోటేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్పీ మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగలు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ జులై 7.న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం మునగాల మండలంలోని ప్రతి గ్రామంలో నిర్వహించాలని ప్రతి గ్రామంలో జెండా దిమ్మెలు నిర్మాణం చెయ్యాలని తెలియజేశారు. మాదిగల దైవం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తన జీవితాన్ని మాదిగ సమాజం కోసం అంకితం చేసాడని, ప్రతి సంక్షేమ పథకం లో మందకృష్ణ మాదిగ పోరాటం ఉందని తెలిపారు.మాదిగ జాతి కోసం పోరాడుతూనే సమాజంలో సబ్బండ వర్గాల శ్రేయస్సు కోసం పాటు పడిన వ్యక్తికి పద్మశ్రీ రావడం ఎంతో సంతోషాదయకమని,ఆ పద్మశ్రీ పేద వర్గాలకు వచ్చిందని, జాతి కోసం చేసిన పోరాటాన్ని గ్రామాలలో తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి మాదిగ బిడ్డకు ఉందని, దాంట్లో భాగంగా స్క్రీన్ లు ఏర్పాటు చేసి ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానాన్ని చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి జిల్లేపల్లి లింగరాజు, జల్లేపల్లి వెంకటేశ్వర్లు, కోటా ప్రవీణ్, భాస్కర్, శ్రీను, రాగిశెట్టి నరసయ్య,కోట రమేష్, కోట సైదబాబు, కోట దుర్గయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కనగల్ కనగల్నుండి మాల్ వరకు రోడ్డు విస్తరణ

రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోతున్న వారితో క్యాంపు కార్యాలయంలో సమావేశం

పేదోళ్లకు అన్యాయం చేసి అభివృద్ధి చేయం

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**చండూరు జూన్ 18 (ప్రజా జ్యోతి)** నల్లగొండ జిల్లా కనగల్ నుండి మాల్ ఆర్ అండ్ బి రోడ్డు విస్తరణలో భాగంగా చండూరు మండలం బంగారిగడ్డ గ్రామంలో రోడ్డు విస్తరణలో కోల్పోతున్న ఇండ్లను పరిశీలించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.బంగారుగడ్డ గ్రామ పరిధిలో డ్రైనేజీ నిర్మాణంతో కలుపుకొని 66 ఫీట్ల వెడల్పుతో రోడ్డును అభివృద్ధి చేస్తున్న సందర్భంగా రోడ్డు వెడల్పులో పూర్తిగా ఎన్ని గృహాలు పోతున్నాయి, పాక్షికంగా ఎన్ని గృహాలకు ఇబ్బంది అవుతుందని బంగారుగడ్డ గ్రామంలో తిరిగి పరిశీలించారు. అంతకుముందు మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ని కలిసిన బంగారుగడ్డ రోడ్డు వెడల్పులో గృహాలు కోల్పోతున్న వారితో మాట్లాడారు. బాధితుల సమస్యలు విని స్వయంగా వచ్చి పరిశీలిస్తానని వెంటనే బయలుదేరి వచ్చి. బంగారుగడ్డలో తిరుగుతూ ఇండ్లను పరిశీలించారు. పేదోళ్లకి అన్యాయం చేసి అభివృద్ధి చేయం, పేదోళ్లకు న్యాయం చేసుకుంటూనే అభివృద్ధి చేస్తాం అని ఎమ్మెల్యే తెలిపారు. రోడ్డు విస్తరణలో గృహాలు కోల్పోతున్న బంగారిగడ్డ గ్రామానికి చెందిన బాధితులు మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కలిసి తమ సమస్యలను విన్నవించారు. తమ సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే పేదోళ్లకు అన్యాయం జరిగే అభివృద్ధి చేయమని, పేదలకు న్యాయం చేస్తూనే అభివృద్ధి జరుపుతామని హామీ ఇచ్చారు. అనంతరం మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామ పరిధిలో జరుగుతున్న రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే.

# భూ భారతి చట్టంతో భూ సమస్యలపరిష్కారం సులభతరం

: -వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం



**నిడమనూరు,జూన్ 18(ప్రజాజ్యోతి):**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారం సులభతరమవుతుందని నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. మండలంలోని తుమ్మడం గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. . ప్రజల ఆకాంక్షలను గుర్తించి భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకే ప్రభుత్వం భూ భారతి చట్టం అమలులోకి తెచ్చిందన్నారు. చట్టంతో ప్రజలకు మెరుగైన ప్రయోజనం చేకూరుతుందన్నారు. ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ జంగాల కృష్ణయ్య, గిర్దావర్ సందీప్, మండల సర్వేయర్ విజయ్ కుమార్, దాడి రాజిరెడ్డి, నాయకులు ముంగి శివమారయ్య, కొండా శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచు కుంకుట్ల కోటమ్మయాదగిరి, పిల్లి రమేశ్, బుర్రి వెంకన్న ,పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయండి

భువనగిరి వ్యవసాయాధికారి వెంకటేశ్వరరావు

సంస్థాన్ నారాయణపురం,



**జూన్ 18, (ప్రజాజ్యోతి) :** రైతులకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వరరావు సూచించారు. బుధవారం సంస్థ నారాయణపురం మండలంలోని గుజ్జ సింగిల్ విండో , వాయిల్లపల్లి, మండల కేంద్రంలోని పలు ఎరువుల షాపులను వెంకటేశ్వరరావు తనిఖీలు చేశారు. ఎరువులు, విత్తనాల సరఫరా విధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎల్లప్పుడూ నాణ్యమైన విత్తనాలు మందులను సరఫరా చేయాలన్నారు. షాపుల వద్ద స్టాక్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. రైతులు సకాలంలో విత్తనాలు నాటడం, కలుపు తీయడం, ఎరువులను వాడటం వల్ల అధిక దిగుబడులను సాధించవచ్చునని తెలిపారు. అదే సమయంలో విత్తనాలు తీసుకెళ్లిన ప్రసీదులను రైతులు భద్రపరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమాలలో మండల వ్యవసాయ అధికారి వర్షిత, ఏఈఓ లు పాల్గొన్నారు.

## యాద్గార్ పల్లి శ్రీ శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి దేవాలయం

ఈ నెల 20న, అష్టమ వార్షిక కళ్యాణ మహోత్సవం



**మిర్యాలగూడ, జూన్ 18, (ప్రజాజ్యోతి):** మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి గ్రామంలో శ్రీ శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి, పర్వత వర్ధిని సమేత శ్రీ అగస్త్యేశ్వరస్వామి వార్ల దేవాలయం లో ఈనెల 20న అష్టమ వార్షిక కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్మాణ కర్త చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మమత లు పేర్కొన్నారు. ఈనెల 20న ఉదయం 6 గంటలకు శ్రీ అగస్త్యేశ్వరస్వామి వారికి మహన్యాస పూర్వక పంచామృతాభిషేకం, ఉదయం 8 గంటలకు శ్రీ చెన్నకేశవ స్వామి వారికి పంచామృతాభిషేకం, ఉదయం 10 గంటలకు మూల మంత్ర హోమం, పూర్ణాహుతి, ఉదయం 11 గంటలకు శ్రీ శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి కళ్యాణ మహోత్సవం జరుపబడుతుందని తెలిపారు ఈ కళ్యాణంలో పాల్గొను దంపతులు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోగలరని తెలిపారు. కళ్యాణములో పాల్గొనే దంపతులు విధిగా సాంప్రదాయ దుస్తులు ధరించవలెననివివరించారు. సాయంత్రం ఐదు గంటలకు ఉత్సవమూర్తుల ఊరేగింపు రాత్రి తొమ్మిది గంటలకు పవలింపు సేవ కార్యక్రమాలునిర్వహిస్తున్నామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కళ్యాణ మహోత్స వము తిలకించి స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారి కృపా కటాక్షములకు పాత్రులు కాగలరనికోరారు

# జంతు సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్**



**నల్గొండ జూన్ 18(ప్రజాజ్యోతి ప్రతినిధి):** జంతు సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన "జంతువుల పై క్రూరత్వ నివారణ" జిల్లా స్థాయి జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ జంతు సంరక్షణకు జంతు హింస నివారణ కమిటీ ద్వారా సొసైటీలను ఏర్పాటు చేయాలని, మున్సిపాలిటీలలోని స్లాటర్ హౌస్ లను నిరంతరం తనిఖీ చేయాలని, ముఖ్యంగా జంతువుల రవాణా సమయంలో అనుమతి ఉందో లేదో తనిఖీచేయాలని, జంతువులకు హాని కలిగించే విధంగా ఎవరు ప్రవర్తించకూడదని, ఒకవేళ ఎవరైనా ప్రవర్తిస్తే రాజ్యాంగ ప్రకారం శిక్షార్హులని తెలిపారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో కుక్కల సంతతిని తగ్గించేందుకు ఆడ కుక్కలకు టీకాలు వేయాలని, జంతువులకు కావాల్సిన ఆహారం, మంచినీటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని ,గోశాల నిర్వాహకులు జంతువుల సంరక్షణ బాధ్యతలను చేపట్టాలని, పక్షులకు తాగునీటిని ఏర్పాటు చేయాలని, వాటి ఆవాసాలైన వృక్షాలను ఎట్టి పరిస్థితులలో నరకవద్దని, అలాగే పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా రోగనిరోధక టీకాలు ఇప్పించాలని, వీధి కుక్కలను చంపకూడదని, ఇతర ప్రాంతాలకు తరలించాలని, జంతు హింస చట్టరీత్యా నేరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జి వి రమేష్ ,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఇతర అధికారులు మాట్లాడుతూ జంతు సంరక్షణకై తీసుకోవాల్సిన చర్యలను తెలియజేశారు.

# నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ వైఖరి మార్చుకోవాలి

ప్రతిరోజు ఏదో ఒక సమస్య

పేరుకు పెద్ద ఆసుపత్రి అక్కడున్న అధికారుల నిర్లక్ష్యం మాత్రం చాలా ఎక్కువే

చిన్న పిల్లల బరువు చూసే మిషన్ పని చేయదు

నిర్లక్ష్యపు సమాధానంతో ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ అరుణ కుమారి




**నల్గొండ జూన్ 18 (ప్రజాజ్యోతి)** నల్లగొండ ప్రభుత్వ మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ప్రతిరోజు ఏదో ఒక సమస్య అక్కడి వారిని ఇబ్బంది పెడుతున్న వైనం అందరికీ తెలిసిందే. పేరుకు పెద్ద ఆసుపత్రి ఆ ఆసుపత్రిలో అన్నీ ఉన్నా అధికారుల నిర్లక్ష్యం మాత్రం చాలా ఎక్కువే అని తేటతెల్లం అవుతుంది. ఇక సూపరింటెండెంట్ మాత్రం ఆమెకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు అని స్పష్టం అవుతుంది. అలాగే ఆమెను మారిస్తే తప్ప అక్కడ పరిస్థితులు మారవు అనే విధంగా ఉంది. చిన్న పిల్లలను చూడటానికి ఒక్క డ్యూటీ డాక్టర్ ఉంటారు. ఆయన అయినా సరిగా చూస్తారా అంటే అది లేదు. పసి పిల్లలతో వచ్చిన వారు ఆ డాక్టర్ వద్ద నిల్చొని లైన్ కట్టి చూపించుకోవల్సిందే. అలాగే ఆ రూమ్ లో చిన్న పిల్లల బరువు చూసే మిషన్ పని చేయదు. ఇగ బరువు చూడాలి అంటే పాపను ఎత్తుకున్న వారిని పాపని చూసాకే బరువు లెక్క వేస్తారు.డ్యూటీ డాక్టర్ ని ఇది ఏంటి అని అడిగితే అంతే పో బాబు అని అమర్యాదగా, దురుసుగా మాట్లాడుతూ అందరూము గట్లనే చూసాం. ప్రైవేటు ఆసుపత్రిలో అయితే గంటలు గంటలు వెయిట్ చేసుకో అనిమాట్లాడుతున్నారు. ఒక వైపు జిల్లాలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా కలెక్టర్ అహర్నిశలు ఆసుపత్రిలో ఏమి లోటు రాకుండా ఉండాలని తెలిపినా ఇక్కడికి వచ్చే ప్రజలు ఇబ్బంది పడకూడదని చెప్పిన అవన్నీ తుంగలో తొక్కి ఇక్కడున్నా సూపరింటెండెంట్ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు ఉన్నారు అని, ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. గడిచిన రెండు రోజుల క్రితం ఒక పసికందు మృతి, అలాగే ఆ పసికందు తల్లి ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లిన విషయం తెలిసిందే. గతంలో కూడా ఇలాంటి కేసులు చాలానే చూశాం. అయితే ఆసుపత్రి ముందు సూపరింటెండెంట్ చేసిన తప్పును ఎండగడుతూ గిరిజన నాయకులు, ఆమె బంధువులు ధర్నా కూడా చేశారు. ఆ సంఘటన మరువక ముందే మరో సంఘట జరిగినా సూపరింటెండెంట్ చీమ కుట్టినట్లు కూడా ఉండడం లేదని, ఉన్నత అధికారులు, అధికార పార్టీ నాయకుల ప్రోద్బలం తనకు ఉంది అన్నట్లు ఆమె వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజలు ప్రజా సంఘాల నేతలు మాట్లాడి ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది ప్రవర్తన మరి దారుణంగా ఉందని అన్నారు దీనికి అన్ని రకాలుగా కారణమైన సూపర్డెంట్ నో సస్పెండ్ చేయాలని అలాగే చిన్న పిల్లల జీవితాలతో ఆడుకుంటున్నందుకు ఆమె పై చర్యలు తీసుకోవాలని పలు సంఘాలు డిమాండ్ చేశారు.

# మోతె పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ నరసింహ



**మోతె జూన్ 18(ప్రజాజ్యోతి):** సూర్యాపేట జిల్లా పోలీసు సూపరింటెండెంట్ నరసింహ మంగళవారం మోతె పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఆయన, శుభ్రతపై అధికారులను ప్రశంసించారు. అలాగే స్టేషన్ లోని కేసుల దరఖాస్తులు, రికార్డులు, నమోదు పద్ధతులు, పత్రాల నిర్వహణ వంటి అంశాలను సవివరంగా పరిశీలించారు. తనిఖీ సందర్భంగా ఎస్పీ నరసింహ పోలీస్ సిబ్బందితో సమావేశమై, ప్రజలకు మరింత న్యాయం చేకూరేలా పని చేయాలని సూచించారు. ప్రజలతో మంచి బంధం ఏర్పరచుకొని, బాధితులకు సహాయపడే విధంగా ప్రతి కేసును బాధ్యతగా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మునగాల సర్కిల్ సీఐ రామకృష్ణ రెడ్డి, ఏ ఎస్ఐలు తదితర అధికారులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించడానికి బాధ్యత గా ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు: పందుల సత్యం గౌడ్



**చండూరు జూన్ 18(ప్రజా జ్యోతి)** భారత ప్రధానిగా నరేంద్ర మోదీ 11 ఏండ్ల పాలన పూర్తి అయిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జె పి నడ్డా ఆదేశాల మేరకు, పర్యావరణ పరిరక్షణ కోసం మున్సిపల్ పార్టీ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ మున్సిపల్ పరిధిలోని అంగడిపేటలో అంగన్వాడీ కేంద్రంలో, ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ బాధ్యతగా ఐదు మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వీరమళ్ళ రాంశెట్టి, బూత్ అధ్యక్షులు బోయపల్లి కిరణ్, నకిరెకంటి శ్రీను,జీవన్, ఇబ్రహీం, శివ, తదితరులు పాల్గొన్నారు.

## పరిపాలనా సౌలభ్యం కోసం మరో ఎంపీటీసీ స్థానం పెంచాలి.



**చిట్యాల జూన్ 18(ప్రజా జ్యోతి)బీ** పరిపాలన సౌలభ్యం ప్రజలకు త్వరితగతిన అందించే సేవలను దృష్టిలో పెట్టుకొని పెద్దకాపర్తి గ్రామంలో ఎంపీటీసీ స్థానాలను పెంచాలని మాజీ ఏఎంసీ చైర్మన్ కాటం వెంకటేశం అన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి కి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో 7500 పైబడి జనాభా 4400 పైగా ఓటర్ల సంఖ్య ఉన్నదని ఇప్పుడున్న ఒక్క ఎంపిటిసి స్థానంతో ప్రజలకు కావలసిన సేవలను త్వరితగతిన అందించడం ఇబ్బందిగా ఉన్నదని పరిపాలన వికేంద్రీకరణ కోసం మరొక ఎంపీటీసీ స్థానం అవసరం ఉన్నది కాబట్టి జనాభా ఓటర్ల ప్రాతిపదికన మరొక ఎంపిటిసి స్థానాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కోరారు. కాటం వెంట పెద్దకాపర్తి ఉపసర్పంచ్ రాచమల్ల జానయ్య, సాగర్ల నాగరాజు యాదవ్, అద్దెల లింగారెడ్డి, ఆవుల సుందర్ తదితరులున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నదే ప్రజా ప్రభుత్వం ఉద్దేశ్యం.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది: ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**కొండమల్లేపల్లి,జూన్ 18,(ప్రజాజ్యోతి)** మండల కేంద్రాంలో కొలముంతల్ పహాడ్ రైతు వేదిక సమీపంలో నూతనంగా నిర్మించిన కేజీబీవి పాఠశాల భవనాన్ని ప్రారంభించి, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్,యూనిఫాం పంపిణీ దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలకు వెలుగులు ప్రసాదించే విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసి పేద, మధ్యతరగతి విద్యార్థులకు గుణాత్మకమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి గారిదే అని పేర్కొన్నారు.గత ప్రభుత్వాల హయాంలో నిర్మించిన కస్తూర్బాగాంధీ పాఠశాలలో సరైన వసతుల్లేక అన్నారు.ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు కోట్లాది రూపాయలను ఖర్చు చేసి అన్ని హంగులతో నూతన భవనాలను నిర్మిస్తున్నారు అని పేర్కొన్నారు.గురుకుల హాస్టల్ విద్యార్థుల ఆలనా పాలన చూస్తున్న ప్రజా ప్రభుత్వం 40 డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ ఛార్జీలు పెంచిన కాంగ్రెస్ ప్రభుత్వం. విద్యార్థులకు పోషకాలతో కూడిన పౌష్టికాహారం అందించడంపై హర్షం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు. గురుకుల హాస్టల్ విద్యార్థులకు అభయ హస్తంగా మారిన కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే దృఢసంకల్పంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, టిపిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్,మాజీ వైస్ ఎంపీపీ వేంకటేశ్వర్లు,మాజీ జడ్పీటీసీ సలహాదారుడు యుగంధర్ రెడ్డి,డి ఈ శైలజ,ఎం ఈ ఓ నాగేశ్వర్ నాయక్, ఎంపిడిఓ బాలరాజు రెడ్డి,ఏ ఈ లస్కర్, ప్రిన్సిపాల్ సరళ,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్య నాయక్,ఆయా మండలాల వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో గోకుల్ బేకరీలో అగ్నిప్రమాదం

సుమారు 4 లక్షల ఆస్తి నష్టం



**మిర్యాలగూడ, జూన్ 18,(ప్రజాజ్యోతి):** మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద ఉన్న గోకుల్ స్వీట్స్ అండ్ బేకరీలో బుధవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదం జరిగింది. బేకరీ యజమాని రాహుల్ అగర్వాల్, స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఉదయం సుమారు పదకొండు గంటల సమయంలో బేకరీపై అంతస్తులు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఏసీలో మంటలు చెలరేగి పక్కనే ఉన్న ప్యాకింగ్ సామాన్లపై పడటంతో ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి. గమనించిన వారు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో ఫైర్ అధికారి యాదగిరి ఆధ్వర్యంలో సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టంజరగకపో యినప్పటికీ, సుమారు నాలుగు లక్షల మేర ఆస్తి నష్టం సంభవించినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. రాజీవ్ చౌక్ వద్ద షాపులన్నీ వరుసగా ఉంటాయి కాగా అగ్నిమాపక సిబ్బంది సకాలంలో మంటలను అదుపు చేయడంతో అగ్ని కీలలు పక్క షాపులకు విస్తరించకుండా పెను ప్రమాదం తప్పినట్లు అయిందని అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## నీతి వ్యాఖ్యలు వల్లిస్తున్న కేటీఆర్.. తిట్టుకుంటున్న ముసలివాళ్ళు

ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమ్నార్

**హైదరాబాద్ :** నీతి వ్యాఖ్యలు వల్లిస్తున్న కేటీఆర్ ను చూసి భార్య భర్తల ఫోన్లు ఎలా వింటాడని కేటీఆర్ ను 65 ఏండ్ల ముసలివాళ్ళు తిడుతున్నారని ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ విమర్శించారు. బుదవారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ తెలంగాణ ప్రజల పరువు బజారున పడేసినందుకు కల్వకుంట్ల కుటుం బానికి నోటీసులు ఇవ్వాలని డిమాండ్ చేవ్సారు.కేటీఆర్ నోరు తెరిస్తే అబద్ధమే మాట్లాడుతా దని,బీఆర్ఎస్ పార్టీ అనేది గతంరేవంత్ రెడ్డి అరగంట బీఆర్ఎస్ గురించి ఆలోచిస్తే ఆ పార్టీలో నలుగురు తప్పా ఎవరూ ఉండరన్నారు.కేటీఆర్ కి ఇంగ్లీష్ ఫుల్... సబ్జెక్టు నిల్ కల్వకుంట్ల కుటుంబం రేవంత్ పేరును కోటి సార్లు పలికి ఉంటారు

## వచ్చేది వానాకాలం... ముందస్తు చర్యలు చేపట్టండి....!

ప్రజల ఇబ్బందులు తొలగించేందుకు

అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, నీటి సరఫరా పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

అధికారుల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ, జూన్ 18,(ప్రజాజ్యోతి):** రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని మిర్యాలగూడ ప్రజలకు అసౌకర్యం కలగకుండా, నాణ్యమైన ప్రమాణాలను పాటిస్తూ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం,మరమ్మత్తు, వాటర్ సరఫరా పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ )అన్నారు.బుధవారం మిర్యాలగూడపట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజా ఆరోగ్యం, మున్సిపల్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమృత స్కీం ద్వారా పట్టణంలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల పైన అధికారులతో చర్చించారు. పట్టణంలో మురుగు నీటి నిల్వయ్యే ప్రదేశాలు గుర్తించాలని, కాలువలలో జమయ్యే చెత్త లాంటి సమస్యల పరిష్కారానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ కీలకమైందన్నారు.అభివృద్ధి పనుల్లో పారదర్శక త,వేగం,నాణ్యత ఉండా లన్నారు.అవసరమైతే మానిటరింగ్ మెకానిజాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. గత పాలకుల నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపంతో ముందుచూపు లేకుండా కోదాడ – జడ్చర్ల రహదారి మధ్యలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మ్యాన్ హోల్ మూతలను మూసేస్తూ రోడ్డు నిర్మాణం చేపట్టడంతో మ్యాన్ హోల్స్ ఎక్కడున్నాయో తెలియక అయోమయ పరిస్థితి నెలకొందన్నారు. కాస్తంత చిన్న వర్షానికే డ్రైనేజీలు పుడుకుపోయి మురుగు నీరు అంత రోడ్లపై పారుతుందన్నారు. ఈ విషయాన్ని నేషనల్ హైవే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ యూసుఫ్, డిఇ వెంకన్న,

## నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ఎదగాలి

**జగిత్యాల :** విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుపుచ్చుకొని జీవితంలో ఉన్నత స్థానం సాధించాలని ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్, ఐఎంఎ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాసరెడ్డి అన్నారు. వాల్మీకి ఆవాసం సేవా భారతి ద్వారా నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో రెండవ బ్యాచ్ శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యశస్వి ఎంటర్ప్రైజెస్ అధినేత కోటగిరి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ రంగు గోపాల్ హాజరుకాగా ప్రధాన వక్తగా డాక్టర్ ఆకుతోట శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ సేవా విభాగం సేవా భారతి ద్వారా దేశవ్యాప్తంగా 1,70,000 సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.

# అతిసారం వ్యాధిని నియంత్రించాలి డాక్టర్ సుధాకర్ నాయక్

**మఠంపల్లి జూన్ 18 (ప్రజా జ్యోతి)** 5 సంవత్సరాల లోపు పిల్లలలో కలిగే అతిసార వ్యాధిని నియంత్రించడం ద్వారా శిశు మరణాలను తగ్గించటముకోసం మండల వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ అధ్యక్షతన మండలస్థాయి టాస్క్ఫోర్స్ మీటింగ్ ను మఠంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మాట్లాడుతూ ఈ నెల 16 వ తేదీ నుండి జూలై 31,2025 వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని, ఆశాలు ప్రతి గృహాన్ని సందర్శించి 5 సంవత్సరాలలోపు పిల్లల అతిసార వ్యాధి కి గురైనట్లుగా గుర్తిస్తే వారికి వెంటనే ఇంటివద్దే జింక్ మాత్రలు మరియు ఓఆర్ఎస్ ద్రావణంతో చికిత్స చేస్తారని ఇంకా అవసరమైతే వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి



తరలించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జగదీష్,మండల విద్యాధికారి వెంకటాచారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అధికారులు మరియు అంగన్వాడి సూపర్వైసర్లు పాల్గొన్నారు.

# నేరేడుగొమ్ము పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



పర్యాటక ప్రాంత వైజాగ్ కాలనీ సాగర్ బ్యాక్ వాటర్ ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్



**నల్గొండ జూన్ 18 (ప్రజా జ్యోతి)** దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలోని నేరేడుగొమ్ము పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని పరిసరాలు,స్థితిగతులు గురించి యస్.ఐ ను అడిగి తెలుసుకుని రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్,స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ.. ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు.దొంగతనాలు జరగకుండా పగలు,రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ లు చేస్తూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం,అక్రమ ఇసుక,పి.డి.యస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోని నియంత్రించాలని అన్నారు. ప్రతి ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉంటూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పని చేయాలని తెలియజేశారు. అనంతరం పర్యాటక ప్రాంతమైన వైజాగ్ కాలనీ సాగర్ బ్యాక్ వాటర్ ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించి అక్కడ జీవనోపాధి కొరకు వచ్చిన ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ నిత్యం సుదూర ప్రాంతాల నుండి అనేక సందర్శకులు ఇక్కడికి వస్తుంటారని ఇటీవల కొంత మంది వ్యక్తులు ఇక్కడ నీటి యొక్క లోతు అంచనా వేయలేక ఈతరాక ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయని అన్నారు.అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.బోట్లు నడిపే నిర్వహకులు పరిసర ప్రాంతాలలో గజ ఈతగాళ్ళు, లైఫ్ జాకెట్స్ లాంటి తగిన ప్రమాణాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.ఎవరైనా మద్యం సేవించి ఒక ప్రాంత నుంచి వేరొక ప్రాంతానికి బోట్లలో ప్రయాణిస్తే అక్కడే నిరాకరించాలని,సెక్యూరిటీ సిబ్బంది లాంటి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.ఇక్కడికి వచ్చే సందర్శకులు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రమాదాల నివారణకు ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ సబ్ డివిజన్ ఏ.ఎస్.పి మౌనిక ఐపీఎస్, దేవరకొండ ఆర్.డి.ఓ రమణా రెడ్డి,డిండి సిఐ బీసన్న, ఎస్పీ సిఐ రాము, ఎమ్మార్వో ఉమాదేవి,నేరేడుకొమ్ము ఎస్.ఐ కొటేష్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది వైజాగ్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి

**జగిత్యాల :** రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. శుక్రవారం మేడిపల్లి మండలంలోని కట్లకుంట గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసే పరిష్కరించాలని అన్నారు. వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు వాటి పూర్తి వివరాలు తీసుకోవాలని, భూ భారతి చట్ట ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు.ఆంతకుముందు మేడిపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు.ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులతో మాట్లాడారు పాఠ్యాంశం బోధన (ఐప్లీ) ఇంటర్ యాక్ట్ ప్లాంట్ ప్యానల్ ద్వారా విద్యార్థులకు బోధించేటప్పుడు తరగతి గదిలో విద్యార్థులతో కూర్చొని జిల్లా కలెక్టర్ విద్యా బోధన ను గమనించారు .పాఠశాల విషయాల గురించి విద్యార్థులను, ఉపాధ్యాయులకు అడిగి తెలుసుకున్నారు.వంటగది సామాగ్రి పప్పు దినుసులు వంట నూనె సంబంధించినవి నాణ్యత పరిమాణాలతో ఉండాలని, పిల్లలకు మంచి భోజనం అందించాలి సూచించారు..

## ఆరోగ్యానికి యోగఎంతోగానో ఉపయోగపడుతుంది

**శారీరిక వ్యాయామం ద్వారా రోగాల నుండి దూరంగా ఉండవచ్చు**

**ఆయుష్ డిపార్ట్మెంట్ హెూమియో డాక్టర్ తయ్యాబా కౌసర్**



**నల్గొండ జూన్ 18 (ప్రజా జ్యోతి)** శరీరం మనసు క్రోడీకరించడమే యోగ అని ఆయుష్ డిపార్ట్మెంట్ హెూమియో డాక్టర్ తయ్యాబా కౌసర్ అన్నారు. బుధవారం ఎస్ఎల్బీసీ లోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో యోగ మాస ఉత్సవాల సందర్భంగా విద్యార్థులకు యోగా శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. దయానందిన జీవితంలో ప్రతిరోజు ఒక గంట ఆరోగ్యానికి కేటాయించాలని అందుకోసం యోగఎంతోగానో ఉపయోగపడుతుందని అన్నారు.ఆహార నియమాలు శారీరిక వ్యాయామం ద్వారా రోగాల భారీ నుండి దూరంగా ఉండవచ్చని అన్నారు. ఈ సందర్భంగా యోగ గురుజీలు కె. భజరంగ్ ప్రసాద్, సింగం ప్రవీణ్, వైష్ణవి, కోమల యోగ శిక్షణను ఇచ్చారు కార్యక్రమంలో మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్ ఎస్ వేణుగోపాల్, , టీచర్లు కృష్ణ సంజయ్, వరలక్ష్మి జ్యోతి పద్మ,నిశాత్, స్టాఫ్ నర్స్ రాము తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల రోడ్లు పటిష్టం

డీబీఎం, బీఎం పొర లేకపోతే గ్రామీణ ప్రాంత రోడ్లు తొందరగా పగుళ్లు ఏర్పడతాయి. భారీ బరువులను రహదారులు తట్టుకోలేవు. త్వరగా గుంతలు పడి పాడవుతున్నాయని అధికారులు గుర్తించారు. డీబీఎం లేదా బీఎం పొరలతో నిర్మిస్తే అవి చాలాకాలంపాటు మన్నికతో ఉంటాయని అధికారులు భావిస్తున్నారు. కాగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని రోడ్లను బీఎం పద్ధతిలో, ఆర్అండ్బీ పరిధిలోని రోడ్లను డీబీఎం పద్ధతిలో నిర్మించేందుకు ప్రతిపాదనలు తయారు చేసి సర్వే పూర్తి చేశారు. ఈ మేరకు సూర్యాపేట నియోజకవర్గంలో ప్రతి మండలానికి రెండేసి పంచాయతీరాజ్ రోడ్లను సర్వేచేసి ప్రతిపాదనలు పంపించారు. సూర్యాపేట నియోజకవర్గంలోని ఆత్మకూర్(ఎస్) మండలంలో చివ్వెంల-ముకుందాపురం రోడ్డు నుంచి మిద్దెనపల్లి వరకు 9.8కి.మీ., సూర్యాపేట-దంతాలపల్లి రోడ్డు నుంచి పాతర్లపహాడ్ వరకు 3.00, చివ్వెంల మండలంలో వీకేపహాడ్-జగనతండాకు 5.3, నేషనల్హైవే నుంచి తిమ్మాపురం 7.00, పెన్పహాడ్లో గాజులమొల్కాపురం-తిరుమలగిరి 10.3, తుల్జారావుపేట-పెన్పహాడ్ 9.00, సూర్యాపేట మండలంలో సూర్యాపేట-జనగామ రోడ్డు నుంచి దాస్తండా 7.3 కి.మీ., శాంతినగర్ నుంచి కుసుమోరిగూడెం వరకు 7.కిమీ. నిడివిలో ఇలాంటి రోడ్లు నిర్మించనున్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాధి ముబారక్ సీఎంఆర్ చెక్కులు పంపిణీ

**కోరుట్ల :** పట్టణంలోని కల్లూర్ రోడ్డు లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం పట్టణ, మండలానికి సంబంధించిన 1 కోటి 7 లక్షల 12 వేల 412 రూపాయల విలువ గల 107 కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.. అలాగే పట్టణ, మండలానికి చెందిన 10 లక్షల 54 వేల రూపాయల విలువగల 37 ముఖ్యమంత్రి సహా నిధి చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు..